# హాప్పీ లెటర్

— కాద పద్మజారాణి

వెరీ డియర్ హిప్పీ,

ఉభయకుశలోపరి. నీవు వ్రాసిన లెటరు అందినది. హిప్పీలీడర్ పోస్టుకి రిజైన్ యివ్వాలని వుందనీ దానికి ఎన్నో కారణాలు వ్రాస్తూ, ఎక్స్‌క్యూజ్ కోరావు కాని .... సారీ .. నిన్ను నేను ఎక్స్‌క్యూజ్ చేయలేను.

అసలు నాకొచ్చిన ట్రబుల్స్‌తో కంపేర్ చేస్తే నీ ట్రబుల్స్ చాలా సింపుల్ అనిపిస్తోంది మరి యీమాత్రానికే యిలా వర్రీ అయిపోయి అలా రిజైన్ యిచ్చేయాలనుకోవడం యింటలిజెంట్స్ లక్షణం కాదు. పైగా అది నాన్‌సెన్స్. అని నా ఒపినియన్. లైఫ్‌లో ఎన్నో డిఫికల్టీస్ వస్తుంటాయ్. కాని ఎవరైనా ఎక్స్‌పైర్ అవ్వాలని కోరుకుంటారా? నో....నో....ప్రతి పెర్సన్ అంత డిఫికల్టీలోను కొంత ఏంబిషన్ కల్పించుకుంటాడు: బ్రతకడానికి ట్రై చేస్తాడు. అలాగే లీడర్ కూడా తాను ఎన్ని ఇన్సల్ట్స్ పొందినా తన లీడర్ పోస్టుకి మాత్రం నిశ్శ్యాదులుకోడు. నిన్నుచూచి జాలి పడ్తున్నాను. ఇక నాస్టోరీ విను.

మొన్న మధ్య చౌరంగీ రోడ్డులో ఒక వ్యక్తిని చూసాను తను నేటి ఫేషన్‌కే ఫేషన్ అనిపించేటంత అప్టుడేట్‌గా వున్నాడు. మైన్లీ ఆ పెర్సన్‌ని చూడగానే ఎండ్ లెస్ జోయ్‌లో ఉక్కిరి బిక్కిరయి, వెంటనే అతన్ని కౌగలించుకున్నాను. చెంప చెళ్ళుమంది. (నాదే) వెనుక ఆ వ్యక్తి గొంతు కీచు మంది.—" యూ ఫూల్....?" నా హార్ట్ ఆగి పోయినంత పనయ్యింది. ఆ వ్యక్తి అమ్మాయి. వెంటనే పరిస్థితి విషమించక ముందే కాలికి బుద్ధి చెప్పి అటు ప్రక్కగా వెళ్తున్న "డబుల్ డెక్కర్" అందుకున్నాను యింటికొచ్చి, ఆ రాత్రంతా మన మాస్టర్ టీచ్ చేసిన "హరే రామ – హరే క్రిష్ణ" మంత్రాన్ని జపిస్తూ కూర్చున్నాను.

నా కాట్‌లో కాపుర ముంటున్న నల్లులు ఇటీవల తమ మకాంని నా హెడ్‌కి మార్చేసాయి. వీటితో ఓ పెద్ద చిక్కొచ్చింది. మొన్న మండేనాడు క్లాస్‌లో లెసన్ వింటుంటే వెనుక నుంచి "నల్లులు నల్లులని" ఒకటే షౌట్స్ ఇక చూడుము గదా : నా నెక్ నిండా నల్లులే. బాయ్స్ కాదు, గర్ల్స్ కూడా ఒకటే నవ్వులు. నన్నూ, నా నల్లులను చూడ్డానికి కాలేజీ అంతా ఎగబడ్డారంటే నువ్వు బిలీవ్ చేస్తావా? అబ్బ! ఈ ఇన్సల్టు లైఫ్‌లో మరువరానిది. ఇంటికి రాగానే డోర్స్ బిగించి, తలంతా కూంబ్‌తో మేడ్లీగా దువ్వాను. నల్లులు వందలకొలది రాలాయి. ఆ తర్వాత కాలేజీలో జరిగిన ఇన్సిడెంట్‌కి ఆ రాత్రంతా కడివెడు కన్నీటికి ఏడ్చాను. వరుసగా వన్ వీక్ కాలేజీ ముఖం చూడ లేదు ఆ తర్వాత మామూలే గర్ల్స్

**వ్యంగ్య రచన**

మాత్రం నన్ను చూడగానే "హరి" అని నవ్వుకుంటున్నారు. ఇంతకన్నా ఏం చెప్పమంటావ్ నా ప్రియా.

పోయిన వారం మా యంగ్ హిప్పీ క్లబ్ లోని లేడీస్ స్ట్రైక్ చేశారు. ఎందుకో తెలుసా? వారు గంటల తరబడి చేసుకుంటున్న ఫేస్ టాయిలెట్ కి వారి బెడ్ లాక్స్ గ్రేట్ న్యూసెన్స్ కలిగిస్తున్నాయట. అంటే వాటిలో వుండే జిడ్డు వారి ఫేస్ కి అంటుకుంటున్నాయట. అందుకే "అవి" తీసేయడం మానేశారు. వాళ్ళని నచ్చచెప్పేసరికి నా హాట్ ప్రాణం మైల్ కొచ్చిందంటే నమ్ము. ఇంతకీ తెలివిగా ఏం తీర్పు చెప్పానంటే — ఆ బెడ్ లాక్స్ కి క్రీమ్ రాయడం మానేస్తే యిబ్బంది లేదని. లేడీసంతా వెంటనే గుడ్ ఐడియా యిచ్చినందుకుగాను ఆ రోజే మా హిప్పీ క్లబ్ హాలులో గ్రాండ్గా సన్మానం ఏర్పాటుచేసి, నాకో మాంచి పాయిజన్ మెడల్ హిప్పీ డ్రెస్ ప్రెజెంట్ చేశారు. ఈ రెస్పెక్ట్ నాకు కాదు మన ఆల్ హిప్పీస్ బ్రదర్స్ కి జరిగినందుకు ఎంతో సంతోషించాను.

ఇలా వ్రాసుకుపోతే నా ఎక్స్పీరియన్స్ ఎన్నో వున్నాయి కాని. అవన్నీ వ్రాసి పంపలేను. ఎందుకంటే ఈ వేళ మా క్లబ్ వారి ఎంగేజ్మెంట్ ఉంది. యింకా దానికి వెళ్ళాలి.

ఒన్ థింగ్ మరిచా యింకో చిన్నపిల్లాడిలా డాడీ మమ్మీ అంటూ టాక్ చేయడం ఎంత బోర్. యింత వయసొచ్చాక ఎన్నాళ్ళు మామూలుగా సర్కిల్లో లీడర్లు కాకుండా కాలేజ్ లైఫ్ అనుభవిస్తామో అన్నది క్వశ్చను. అసలు హిప్పీ గా వుండగానే ఏముంది.... డాడ్... ఆ పదం మాత్రమే అంటూ వెంటపడ్డారు నా ఫ్రెండ్స్. ఇక ఆ లైఫ్ లో ఉంటే మన పని గోవిందా....!

"..... అన్నట్టు.... గోవిందా అంటే జ్ఞాపకం వచ్చింది. నిజంగా ఎగ్జామ్స్ అయ్యాక తిరుపతి వెళ్తావా? వెళ్తే వెళ్లావు గాని పీక్ గురించి హెయిర్ మాత్రం ఆ రిచ్ స్వామికి యిచ్చేయకు. అది మన హిప్పీయిజానికే తలవంపు! అక్కడి కెళ్ళి బాగా ఎంజాయ్ చేయి. ఆల్సో అక్కడ మనవాళ్ళు వుంటే కలుసుకో. ఎక్కువగా గుంపులోనే కనబడతాయని నా హోప్.

మన అసోసియేషన్ అన్ని సంఘాల మాదిరిది కాదు. మనలో స్వార్థం, మోహం, ద్వేషం లాంటి బాడ్ ఎమ్స్ లేవు. మనదంతా ఒకటే మతం. అదే ఈ క్వాలిటీ ఎప్పుడైనా ఇండియాలో చేరి, ఎంజాయ్ చేయొచ్చు. మన ప్రగతిలో నా పట్టు వుంది. అసలు నన్ను అడిగితే పూర్వం కింగ్స్ అందరూ హిప్పీలే అంటాను. కావాలంటే చందమామ మొదలగు మేగజైన్స్ లోని పిక్చర్స్ చూడు. ప్రతి వాళ్లలో హెయిర్ స్టైల్, బెడ్ లాక్స్ కనిపిస్తాయి. అయినా ఈ ప్రజలు చాలా మూర్ఖులోయ్. పాతవే క్రొత్తగా ప్రవేశపెడుతున్నామనే రియాల్టి తెలుసుకోలేని వంకలు. అయితే ఏం.... మన ప్రగతిని గుర్తించి, మనకి వారు చేసిన ఇన్సల్ట్స్ కి ఎక్స్ఛేంజ్ కోరే రోజు రాక మానదు. ఆ రోజు తప్పక వస్తుందనే నా బిలీఫ్.

ఏం. యింత వ్రాసినా యింకా నీకు రిజైన్ చేయాలనే వుందా? మెడియార్ హిప్పీ. యింత పిరికివాడివైతే ఎలా? గోయ్ లోర్డ్స్ గ్రహిస్తుంటాయని బ్యూటిఫుల్ రోజెస్ని వదులుకుంటామా? ట్రబుల్స్ కలకాలం వుండవని ఓల్డ్ మెన్ అంటారు. ఆ సర్కిల్ వారు ఎంతో ఎక్స్పీరియన్స్ తో వ్రాసారో యిప్పుడు అండర్స్టాండ్ అవుతోంది. మనలో ఏదో అన్యాయం హిప్పీ సంఘానికి అన్యాయం చేస్తావా? ఇదిగో చూడు. మంచిగా చెబుతున్నా.... మరో గుడ్ డేస్ రాక మానవు ...రాక మానవు

ఈ "నా "టానిక్" లెటరు నీ ఒపీనియన్ మార్చుతుందని ఆశిస్తూ నిన్ను డైవ్ చేయమని, మన గురువుగారు చెప్పిన మంత్రం "హరేరామ హరేకృష్ణ" గీతంతో ఆనందిని పాడుకుంటూ, ఈ లెటరు ముగిస్తున్నాను ★